News Daily

ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com

Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :182 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ప్రపంచ నగరాలతో పోటీపడుతూ ముందుకువెళ్తున్నాం
- భారత్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్
- కృష్ణా, గోదావరి జలాలపై తగ్గేదే లేదు
- త్వరలో తెలంగాణకు మరో రెండు ఎయిర్పోర్టులు

వివరాలు 2లో..



గోల్కొండ: అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. 1947 ఆగస్టు 15న నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందన్నారు." దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం. నెహ్రూ స్ఫూర్తిదాయక మాటలతో దేశానికి దిశానిర్దేశం చేశారు. నాటి ప్రధాని నెహ్రూ కేవలం ప్రసంగాలతో సరిపెట్టలేదు. పటిష్ఠ భారత్ కోసం ఎన్నో

# బెదిరింపులకు భయపడం
# వెనకడుగు వేయబోం

## ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ



ఎందరి త్యాగాల ఫలితమో నేడు స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎర్రకోట నుంచి 12వ సారి జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. నాడు సాధించిన స్వాతంత్ర్య ఫలాలనే నేడు అనుభవిస్తున్నామని చెప్పారు. దాదాపు 140 కోట్ల మంది సంకల్ప పండగ అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరే సమయం ఇదేనని మోదీ అన్నారు. జాతీయ భావన ఉప్పొంగే సమయం నేడు అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తనకు యువత, శక్తి సామర్థ్యాలపై అపారమైన నమ్మకం ఉందని అన్నారు. మన దేశ యువత అన్ని రంగాల్లో దేశాన్ని మరింత ముందుకు తీసుకెళుతుందన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు.

- దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 'ఆపరేషన్ సిందూర్' పేరుతో వాయుసేన హెలికాప్టర్ల ప్రత్యేక ప్రదర్శన
- వేదికపై పూల వర్షం కురిపించిన ఎంఐ-17 హెలికాప్టర్లు
- వేడుకల్లో పాల్గొన్న 2,500 మంది ఎన్‌సీసీ, 'మై భారత్' వాలంటీర్లు
- ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని

## అణు రియాక్టర్లపై...

త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్స్ రాజ్యమేలుతాయని మోదీ తెలిపారు. పది కొత్త అణు రియాక్టర్ల పనులను వేగం పెంచుతామన్న మోదీ 2047 నాటికి పది రెట్లు న్యూక్లియర్ ఎనర్జీని పెంచుతామని మోదీ తెలిపారు. ప్రపంచమంతా నేడు కీలక ఖనిజాలపై ఆసక్తి చూపుతుందన్నారు. ఉగ్రవాదం ప్రపంచ మానవాళి మనుగడకే ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. పహాల్గాం దాడిని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అమాయకులను మతం పేరు అడిగి కాల్చి చంపారని అన్నారు. అందుకు ప్రతీకారం తీర్చుకున్నామన్న మోదీ ఆపరేషన్ సింధూర్ తో శత్రువులను ఊహించని రీతిలో దెబ్బతీశామని ప్రధాని మోదీ చెప్పారు. శత్రుమూకలను లక్ష్యం, సమయం ఎంచుకుని దాడి చేసేందుకు పూర్తి స్వేచ్ఛను త్రివిధ దళాలకు ఇచ్చామని తెలిపారు.



# సీఎం రేవంత్‌రెడ్డినే అడుగుతున్నా.. పదవులు.. పైసలు మీకేనా?

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



పదవులు మీకే.. పైసలూ మీకేనా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అడుగుతున్నానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. 'వలిగొండ-చౌటుప్పల్ రోడ్డు బిల్లు రావడం లేదని కాంట్రాక్టర్ పని చేయట్లేదు. ఆ బిల్లు ముఖ్యమంత్రి ఇస్తే వస్తుంది. అందుకే ముఖ్యమంత్రిని ఉద్దేశించి అదే అంటున్నా. ముఖ్యమంత్రిని, పార్టీని విమర్శించడం లేదు' అని స్పష్టంచేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో శుక్రవారం రాత్రి నిర్వహించిన

వివరాలు 2లో..

# ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం



- ఏపీలో 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం
- విజయవాడలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- 8,458 బస్సుల్లో ఈ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడి
- ఏటా రూ.2,000 కోట్లు ప్రభుత్వం భరించనుందని స్పష్టీకరణ
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని తెలిపిన పవన్ కల్యాణ్
- ఈ పథకంతో మహిళలకు నెలకు రూ.2,000 వరకు ఆదా

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తమ కీలక ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేసింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,

వివరాలు 2లో..

## ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా?



ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా? అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. " ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## గొడుగులు లేకుండా.. కుండపోత వర్షంలో
## తడుస్తూనే రాష్ట్రపతి నివాళులు



భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ, రాజకీయ నాయకులు వివిధ ప్రదేశాలలో జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా దేశం కోసం ప్రాణాలను అర్పించిన సైనికులకు జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛంతో నివాళులర్పించారు. ఆమెతో పాటు సైనిక నాయకులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఉన్నారు. అయితే ప్రస్తుతం దీనికి సంబంధించి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దేశ రాజధానిలో స్వాతంత్ర వేడుకల సమయంలో భారీ వర్షంలో గొడుగు కూడా లేకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిలబడి అమరవీరులకు సెల్యూట్ చేస్తు నివాళులర్పించారు. తరువాత ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన తొమ్మిది మంది భారత వైమానిక దళ అధికారులకు వీర్ చక్ర అవార్డులు లభించాయి.

# మీ పెట్టుబడులకు నాదీ భరోసా





- నేను మధ్య తరగతి నుంచి వచ్చా.. కష్ట నష్టాలు తెలుసు
- నాకు ఇంగ్లీష్ రాకపోవచ్చు.. కానీ తెలివి తేటలున్నాయి
- ప్రజోపయోగ పాలసీ తేవడానికి నేను సిద్ధంగానే ఉన్నా

- అపోహలకు లొంగొద్దు..
- పార్టీల మధ్య విమర్శలు సహజం
- కాలుష్య రహిత నగరంగా ఫ్యూచర్ సిటీ
- నేనూ రియల్టర్నే.. కోకాపేటలో
- ఒకప్పుడు 8 లక్షలు ఎకరం కొన్నా
- ఇప్పుడు అక్కడ ఎకరం వంద కోట్ల రూపాయలు
- క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: పెట్టుబడిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్వెస్టర్ల పెట్టుబడులకు కూడా భద్రత కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులు లాభాలు పొందేలా కూడా మా ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. ఇన్వెస్టర్లు ప్రభుత్వంతో తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. శుక్రవారం (ఆగస్ట్ 15) హైదరాబాద్?లోని హైటెక్స్?లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ దిగ్గజ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల లో పారదర్శకత ఉండాలన్నారు. రాజీవ్ గాంధీ హయాం లోనే దేశంలో ఐటీ అభివృద్ధి జరిగిందని అన్నారు. హైదరాబాద్?లో ఐటీ అభివృద్ధి కొనసాగుతోందని.. ఐటీ డెవలప్మెంట్?పై కొందరు అపోహలు సృష్టించే అవకాశం ఉందని.. ఆ అపోహలను మీరు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ వచ్చేందుకు పలు విదేశీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. మా పాలసీలు అందరినీ సంతృప్తి పరచకపోవచ్చన్నారు. నాది మధ్య తరగతి మనస్తత్వమని.. పెట్టుబడిదారుడిని కాదని అన్నారు. ప్రజల సంపద కొల్లగొట్టే వ్యక్తిని కాదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో హైదరాబాద్ లో మెట్రో విస్తరించి ఉంటే.. ఇవాళ ట్రాఫిక్ సమస్య కొంతైనా తీరేదని అన్నారు.

# బెదిరింపులకు భయపడం.. వెనకడుగు వేయబోం

- మొదటి పేజీ తరువాయి

**సింధూ జలాల ఒప్పందంపై...**

అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడే ప్రసక్తి లేదని మోదీ పరోక్షంగా పాకిస్తాన్ కు వార్నింగ్ ఇచ్చారు. మరోసారి చెబుతున్నానని, నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదని మోదీ కుండబద్దలు కొట్టారు. సింధూ జలాలను భారత భూభాగానికి మళ్లిస్తామని, నీరు లేని ప్రాంతాలకు వాటిని తరలిస్తామని తెలిపారు. అమృత్ భారత్ మన నినాదం కావాలని మోదీ అన్నారు. సమృద్ధ్ భారత్ మన అజెండా కావాలని మోదీ ఆకాంక్షించారు. అనేక సంస్కరణల మూలంగానే భారత్ నేడు అగ్ర రాజ్యాల సరసన తలెత్తుకునేలా నిలిచిందని మోదీ తెలిపారు. సైబర్ టెక్నాలజీ, డీప్ టెక్నాలజీ లో భారత్ కీలక భూమిక పోషిస్తుందని మోదీ తెలిపారు. త్యాగాలు చేసిన సైనికులకు తన వందనాలు తెలిపారు.

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఈ చారిత్రక వేడుకల సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వాయుసేన హెలికాప్టర్లు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడం, వేదికపై పూల వర్షం కురిపించడం ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శుక్రవారం ఉదయం సుమారు 7:30 గంటలకు ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత, వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఆఫీసర్ రషికా శర్మ సహాయంతో ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపనతో ఆ ప్రాంతం మార్మోగగా, 21 తుపాకులతో గౌరవ వందనం సమర్పించారు.

పతాకావిష్కరణ జరిగిన వెంటనే, భారత వాయుసేనకు చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు ఆకాశంలో కనువిందు చేశాయి. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని ప్రదర్శించగా, మరొకటి 'ఆపరేషన్ సిందూర్' బ్యానర్‌ను ప్రదర్శిస్తూ వేదికపై పూల వర్షం కురిపించింది. సాయుధ దళాల త్యాగనిరతికి గుర్తుగా ఈ ప్రదర్శన నిర్వహించారు.

అనంతరం ప్రధాని మోదీ ఎర్రకోట బురుజుల నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఇది ఆయనకు వరుసగా 12వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కావడం విశేషం. ఈ వేడుకల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 2,500 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. వీరంతా జ్ఞానపథ్ వద్ద 'నయా భారత్' లోగో ఆకారంలో కూర్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ఎర్రకోట నుంచి పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్..!**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, పొరుగుదేశం పాకిస్థాన్‌కు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పాకిస్థాన్ నుంచి వస్తున్న అణు బెదిరింపులను భారత్ ఎంతమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, దశాబ్దాలుగా అమల్లో ఉన్న సింధు జలాల ఒప్పందాన్ని ఇకపై భారత్ అంగీకరించబోదని సంచలన ప్రకటన చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. "నీళ్లు, రక్తం ఎప్పటికీ కలిసి ప్రవహించవు" అని పునరుద్ఘాటించారు. మన దేశానికి చెందిన నీటిని పాకిస్థాన్‌తో పంచుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

"మన భూములు దాహంతో అల్లాడుతుంటే, శత్రువుల నేలలను తడపడానికి మన నీటిని వాడుకున్నారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. భారతదేశానికి చెందిన నీటిపై మనకు, మన రైతులకు పూర్తి హక్కు ఉంటుంది. దేశ, రైతుల సంక్షేమం కోసం సింధు జలాల ఒప్పందాన్ని మేం అంగీకరించడం లేదు" అని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా తేల్చిచెప్పారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం 140 కోట్ల మంది భారతీయుల సంకల్పాలకు ప్రతీక అని మోదీ అభివర్ణించారు. దేశం సాధించిన సమిష్టి విజయాలను చూసి గర్వపడాల్సిన తరుణమిదని అన్నారు. ఎడారులు, హిమాలయ శిఖరాలు, సముద్ర తీరాలు అనే తేడా లేకుండా దేశంలోని ప్రతి మూల నుంచి ఒకే నినాదం వినిపిస్తోందని, అదే ప్రాణం కంటే ప్రియమైన మాతృభూమి గీతమని పేర్కొన్నారు. గత 75 ఏళ్లుగా భారత రాజ్యాంగం మనకు మార్గనిర్దేశం చేస్తోందని గుర్తుచేశారు. "వికసిత భారత్" నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చర్యలను చేపట్టారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సాహసోపేత నిర్ణయాలతో సాగుతోంది. ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నాం. సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన. దేశంలో ఎక్కడా లేనివిధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. రేషన్‌షాపులు పేదవాడి ఆకలితీర్చే భరోసా కేంద్రాలుగా మారాయి.

**రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. విత్తనాలు వేసే నాటికి రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేశాం. పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశాం. రైతు పండించిన చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తున్నాం. ధాన్యం విక్రయించిన 48 మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేశాం. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు. కాళేశ్వరం నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించాం.

**గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. మన వాటా సాధించేవరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరికి నీళ్లు ఇవ్వడం గురించి ఆలోచిస్తాం. నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయి. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసింది. అంత డబ్బును వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవడం జరగదు. ఎన్నో శతాబ్దాలుగా హైదరాబాద్ అంటే ఒక బ్రాండ్ ఉంది. హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్‌ను మరింత ముందుకుతీసుకెళ్తాం. ఇటీవల ప్రపంచ సుందరీమణుల పోటీలకు హైదరాబాద్ వేదికైంది. పోటీలకు వచ్చిన వారికి తెలంగాణ ప్రత్యేకతలు చూపించాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ నిర్మాణానికి 200 ఎకరాలు కేటాయించాం. హైదరాబాద్‌లో జరిగిన బయో ఏసియా సదస్సు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇక్కడి ఫార్మా కంపెనీలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయి.

**మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం**

మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం చూపుతాం. హైదరాబాద్ గేట్ వేతో తెలంగాణ ముఖచిత్రాన్ని చాటిచెప్తాం. బాపూఘాట్‌ను గాంధీ సరోవర్ పేరుతో అభివృద్ధి చేస్తాం. మనకు శంషాబాద్ విమానాశ్రయం ఒక్కటే ఉంది. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు కొత్త ఎయిర్‌పోర్టులు రానున్నాయి. హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో కీలక ప్రాజెక్టులు నిర్మిస్తాం. హైదరాబాద్‌ను శుభ్రమైన, సౌకర్యవంతమైన నగరంగా మారుస్తాం. శుభ్రమైన నగరమే లక్ష్యంగా ఏర్పాటు చేసిందే హైడ్రా వ్యవస్థ. ఆనాటి పాలకులు హిమాయత్‌సాగర్, హుస్సేన్ సాగర్‌తో వరదకు పరిష్కారం చూపారు. చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలవడంతో ఇబ్బంది పడుతున్నాం. దిల్లీ , బెంగళూరు పరిస్థితి రావొద్దంటే కబ్జాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. అందుకు హైడ్రాకు అందరం సహకరించాల్సి ఉంది. రూ.30 వేల కోట్ల విలువైన భూములను హైడ్రా కాపాడింది. కబ్జాలతో కనుమరుగైన బతుకమ్మ కుంటలను హైడ్రా పునరుద్ధరించింది.

**ప్రపంచానికే ఆదర్శంగా నిలుపుతాం**

ప్రపంచానికే ఆదర్శంగానిలిచేలా, తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో విజినరీ డాక్యుమెంట్ ఏర్పాటు చేశాం. విజనరీ డాక్యుమెంట్ డిసెంబర్ 9న ప్రజల ముందు ఉంచుతాం. భారత్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ నగరం నిలుస్తుంది. 30 ట్రిలియన్ డాలర్ ఎకానమీలో తెలంగాణ అగ్ర భాగస్వామిగా నిలుస్తుంది. జీడీపీలో ప్రస్తుతం 5 శాతం ఉన్న వాటాను 10శాతానికి పెంచుతాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. విశ్వ క్రీడల్లో మన ఖ్యాతి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. మన యువతకు క్రీడా సదుపాయాల కోసం క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. పోలీసింగ్ వ్యవస్థలో రాష్ట్ర పోలీసులు ముందు వరుసలో నిలవడం గర్వకారణం. డ్రగ్ నియంత్రణలో తెలంగాణ పోలీసులు ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలిచారు. గత ప్రభుత్వం మాకు వారసత్వంగా రూ.8.21 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిపోయింది. ఓ వైపు దానికి వడ్డీలు కడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

మంత్రి నారా లోకేశ్ నేడు విజయవాడలో లాంఛనంగా ప్రారంభించారు. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. గుర్తింపు కార్డు చూపించి ఈ సేవలను వినియోగించుకోవచ్చని ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,458 బస్సులను ఈ పథకం కోసం కేటాయించినట్లు పేర్కొన్నారు. 'స్త్రీ శక్తి' పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.2,000 కోట్లు ఖర్చు చేయనుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం కేవలం ఉచిత ప్రయాణానికే పరిమితం కాదని, మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, స్వేచ్ఛను అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రతీ మహిళకు నెలకు రూ.1,500 నుంచి రూ.2,000 వరకు ఆదా అవుతుందని అన్నారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, సిబ్బందికి బాడీ వార్న్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్ని అవరోధాలనైనా అధిగమించి, 'సూపర్ సిక్స్' పథకాలను సమర్థంగా అమలు చేసి చూపిస్తుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళల తరఫున సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అమరావతి అభివృద్ధికి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారానికి మార్గనిర్దేశం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజ్ భవన్ లో 'ఎట్ హోమ్' కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు

- విజయవాడ రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం' కార్యక్రమం
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గవర్నర్ తేనీటి విందు
- పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హాజరైన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మంత్రులు, ఉన్నతాధికారులు
- పలు రంగాల ప్రముఖులతో సందడిగా మారిన రాజ్‌భవన్ ప్రాంగణం



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ 'ఎట్ హోం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని రాజకీయ, న్యాయ, పరిపాలన రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో రాజ్‌భవన్ ప్రాంగణం సందడిగా మారింది. గవర్నర్ ఏర్పాటు చేసిన ఈ తేనీటి విందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి హాజరయ్యారు. వీరితో పాటు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో పాటు ఇతర ఉన్నతాధికారులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో 'పద్మ' పురస్కార గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రముఖులు ఒకరినొకరు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ 'ఎట్ హోం' కార్యక్రమం, రాష్ట్రంలోని ప్రముఖుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించే వేదికగా నిలిచింది.

# సీఎం రేవంత్‌రెడ్డినే అడుగుతున్నా.. పదవులు.. పైసలు మీకేనా?

- మొదటి పేజీ తరువాయి

సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ విగ్రహావిష్కరణ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

'20 నెలల నుంచి మునుగోడు నియోజకవర్గంలో రోడ్లకు, బిల్డింగులకు ఒక్క రూపాయి కూడా రావట్లేదు. నేను మంత్రి దగ్గరకు వెళ్లి అడిగినా రాలేదు. వందసార్లు తిరిగినా ఫలితం లేకపోయింది. అలాంటప్పుడు పదవుల్లో మీరే.. పైసలు మీరే తీసుకుంటున్నారని అడగాలా వద్దా? పదవి(మంత్రి పదవి) విషయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. అది వచ్చేటప్పుడు ఎవ్వరు ఆపినా ఆగదు. పదవి వస్తే ప్రజలకే న్యాయం జరుగుతుంది" అని అన్నారు. 'స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచోళ్లను ఎన్నుకోవాలి. ఎందుకంటే వారితో కలిసి నేను నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసం కొట్లాడాలి' అని అన్నారు.

# ఎర్రకోట వేడుకలకు రాహుల్ గైర్హాజరు.. 'పాకిస్థాన్ ప్రేమికుడు' అంటూ బీజేపీ ఫైర్!



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకాకపోవడం తీవ్ర రాజకీయ దుమారం రేపింది. ఈ అంశంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. రాహుల్ గాంధీ ఒక 'పాకిస్థాన్ ప్రేమికుడు' అని, ఆయనకు జాతీయ ప్రాముఖ్యత ఉన్న కార్యక్రమాలపై గౌరవం లేదని ఘాటుగా విమర్శించింది. ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన ప్రధాన వేడుకలకు రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే దూరంగా ఉన్నారు. దీనిపై బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా తీవ్రంగా స్పందించారు. "రాహుల్ గాంధీ ఒక పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుడు. జాతీయ పర్వదినం రోజున కూడా ఆయన బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. దేశ వ్యతిరేక శక్తులతో సమావేశం కావడానికి ఆయనకు సమయం ఉంటుంది కానీ, దేశం గర్వపడే వేడుకల్లో పాల్గొనడానికి మాత్రం తీరిక ఉండదు" అని ఆయన ఆరోపించారు. బీజేపీ ఎంపీ, మరో అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కూడా రాహుల్ తీరును తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీకి దేశ వ్యతిరేక ధోరణులు ప్రదర్శించడం కొత్తేమీ కాదని, ఇది వారి చరిత్రలోనే ఉందని అన్నారు. జాతీయ ప్రాముఖ్యత ఉన్న సందర్భాలను అవమానించడం ద్వారా రాహుల్ గాంధీ అదే పరంపరను కొనసాగిస్తున్నారని విమర్శించారు. అయితే, రాహుల్ గాంధీ తన పార్లమెంట్ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమంలో పాల్గొనేందుకే ఢిల్లీ వేడుకలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సమాచారం. అయినప్పటికీ, జాతీయ వేడుకకు ఆయన గైర్హాజరు కావడంపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తుండటంతో ఈ అంశం రాజకీయంగా వేడెక్కింది.

# విజయవాడలో పోలీసు వందనం స్వీకరించిన సీఎం చంద్రబాబు...

**విజయవాడలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ**

**పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం**

**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాల ప్రదర్శన, పోలీసుల పరేడ్**

**భారీగా హాజరైన విద్యార్థులు, నగర ప్రజలు**

**పాల్గొన్న సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు**



భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు విజయవాడలో అట్టహాసంగా జరిగాయి. నగరంలోని మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మువ్వన్నెల జెండాకు వందనం చేసి, పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్టేడియం అంతా పర్యటించిన ముఖ్యమంత్రి, పరేడ్‌లో పాల్గొన్న సాయుధ బలగాల కవాతును పరిశీలించారు. ఈ క్రమంలో ప్రజలకు, విద్యార్థులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు బెటాలియన్లు, ఎన్‌సీసీ విద్యార్థులు చేసిన కవాతు ఆకట్టుకుంది. స్వాతంత్ర్య వేడుకలను వీక్షించేందుకు నగర పౌరులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ వాహబ్ పటేల్, వైస్ చైర్మన్ అజీమ్ ఖురేషి, సభ్యులు సల్మాన్, జుబేర్, మిగితా ఫౌండేషన్ సభ్యులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చైర్మన్ వాహబ్ పటేల్ ఏపీజే అబ్దుల్ కలాం గారు దేశానికి చేసినటువంటి సేవలను కొనియాడుతూ వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రవీందర్ నాయక్, కో ఆప్షన్ మెంబర్ నవాబ్ మాజీ సర్పంచులు పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యాస ఊర్మిల రంగారెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో.

● విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు , బెల్టులు , బూట్లు పంపిణీ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో 79వ స్వతంత్రం వేడుకల సందర్భంగా.

స్కూలు విద్యార్థిని విద్యార్థులకు గ్రామ అభివృద్ధి ప్రదాత యాస ఊర్మిళ రంగారెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఎన్నారై యాస సురేందర్ రెడ్డి, డి టి ఓ యాస నరేందర్ రెడ్డి యూఎస్ఏ ఆధ్వర్యంలో.

విద్యార్థులకు డ్రస్సులు, టై బెల్టులు, బ్యాగులు, బూట్లు పంపిణీ కార్యక్రమం జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో, విద్యార్థులకు అందజేసినారు, మీడియాతో మామిడి సత్తిరెడ్డి స్కూల్లో యజమాన్యం గ్రామ పెద్దలు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ మద్దసాని లక్ష్మారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బుఎల్లయ్య గౌడు మర్ల మల్లయ్య అంజిరెడ్డి రఘుపతి రెడ్డి స్కూల్ చైర్మన్ పుష్పలత మర్ల మల్లేశం సిద్దయ్య చారి మొగిలిపాక పాపయ్య పాఠశాల సిబ్బంది కృష్ణమూర్తి లక్ష్మారెడ్డి, పి ఉష,ఉష,సతీష్, బజరంగ్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించినారు.

# నారాయణఖేడ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



**( సీ కే న్యూస్)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ షేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించారు.

కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో వ్యక్తికి జైలు శిక్ష జరిమానా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 15,**గంజాయి అక్రమ రవాణా కేసులో వ్యక్తికి జైలు శిక్ష జరిమానా విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఎడీపీఎస్ స్పెషల్ జడ్జి) ఎస్. సరిత గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. 2023 మార్చి 05 న పాల్వంచ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పరిధిలో ఏసీ ఎన్ఫోర్స్మెంటు ఖమ్మం స్క్వాడ్ అధికారి ముబిషార్ అహ్మద్ తనిఖీ చేస్తుండగా హనుమకొండ నివాసి జన్ను మనోహర్ హెూండా డియో స్కూటీ పై 07 కిలోల 250 గ్రాముల గంజాయి ప్యాకెట్లు అక్రమంగా తీసుకెళ్లి చూడగా జన్ను మనోహర్ కుమారు వద్ద రికవరీ చేసి పాల్వంచ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. గుర్నాథ్ కు హ్యాండోవర్ చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు . కోర్టులో ముగ్గురు సాక్షులను విచారించారు. వాదోపవాదాలు విన్న అనంతరం జెన్ను మనోహర్ కుమార్ కు రెండు సంవత్సరం ల కఠిన కారా గార శిక్ష, రూ .20,000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ పిసి రామకృష్ణ లు సహకరించారు.

## స్వతంత్రదినోత్సవం వేడుకలు పోలంపల్లిలో ఘనంగా



**ఆగష్టు 15 ( సీ కే న్యూస్) చేగుంట** :79 వ, స్వతంత్ర దినోత్సవం వేడుకలు చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద మరియు ప్రాథమిక పాఠశాల ప్రైమరీ స్కూల్ లో మరియు అంగన్ వాడి కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు అధికారంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ, స్రవంతి ఆధ్వర్యంలో, నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ స్రవంతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు వినోద,అంగన్వాడి టీచర్ మమత, ఆశ వర్కర్ లక్ష్మి, ఆయా రజిత, పాఠశాల విద్యార్థి విద్యార్థులు, గ్రామ పెద్దలు యువజన సంఘాలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# 212 బిఎన్ సిఆర్‌పిఎఫ్ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 15,** 212 బిఎన్ సిఆర్‌పిఎఫ్ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కమాండెంట్ 212 బిఎన్ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను అందరికీ వివరించారు, ఆ తర్వాత స్వీట్లు పంపిణీ చేశారు. ఈ విజయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కమాండెంట్ దినేష్ కుమార్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ శర్మ, డిప్యూటీ కమాండెంట్ డాక్టర్ శ్యామ్ కుమార్, ఎస్ఎంఓ/డిసి మరియు సబార్డినేట్ అధికారులు మరియు సైనికులు సహా ఇతర అధికారులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. దీనిలో సివిల్ వైద్యులు కూడా పాల్గొన్నారు మరియు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. దీని తరువాత, శ్యామ్ పై క్రీడలను నిర్వహించడం ద్వారా సాధారణ ప్రజలతో సిఆర్‌పిఎఫ్ సంబంధాన్ని మరింత బలోపేతం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని గొప్ప వైభవంగా మరియు ప్రదర్శనతో జరుపుకుంటూ, ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో అన్ని అధికారులు సబార్డినేట్ అధికారులు మరియు సైనికులు ఉత్సాహంగా పాల్గొని 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవంతం మరియు చిరస్మరణీయంగా మార్చారు.





# స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సింజెంట సీడ్స్ ఆధ్వర్యంలో



**ఆగష్టు 15 ( సీ కే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా సింజెంట సీడ్స్ వారు జంగరాయి గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి విద్యార్థుల కు ఎగ్జామ్స్ పాడ్స్, పెన్నులు, అగన్వాడీ పిల్లలకు పలుకలు పెన్సిల్స్ ఇవ్వడం జరిగింది దీనికి అతిథులు గా మేనేజర్ ప్రణేష్ శెట్టి,ఆర్గనైజరలు దుర్గం మహేష్ గౌడ్,అంజిరెడ్డి, చౌదం శ్రీనివాస్, కుమారి వెంకటేష్, సింజెంట ప్రతినిధులు బాబుకుమార్, ఎల్లం, బాలారాజ్, సుధాకర్, మహేందర్, ఉదయ్ మరియు పాఠశాల ఉపాధ్యాయలు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజా నాట్యమండలి జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి:



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**

ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు

ఆత్మకూరు(ఎం): ఆగస్టు 20, 21వ నాడు రామన్నపేటలో ప్రజాకవి సుద్దాల హనుమంత్ కళ ప్రాంగణంలో నిర్వహించే ప్రజా నాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహా సభలకు కళాకారులు, రచయితలు, కళాబిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా నాట్యమండలి జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహా సభల ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా సభలను సందర్భంగా నిర్వహించే జానపద, వీధి నాటకోత్సవాలను తిలకించి కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి మండల అధ్యక్షుడు సంఘపాక స్వామి, కార్యదర్శి ఎలంకి స్వామి, ప్రజా నాట్య మండలి మాజీ డివిజన్ కార్యదర్శి ఎలిమినేటి నాగేష్ ,ప్రజా సంఘాల నాయకులు వేముల బిక్షం, రచ్చ గోవర్ధన్, నోముల స్వామి, కందిడి అనంత రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, కరుపాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ తాసిల్దార్ గా ధనియాల వెంకటేశ్వర్లు.

**మంత్రి తుమ్మల చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకు తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్), ఆగష్టు 15,**

భద్రాచలం తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ వ్యవధిలోనే భద్రాచలం ఉత్తమ తాసిల్దార్ గా రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదగా 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రశంసా పత్రం అందుకున్న భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు. పలువురు హర్షం వ్యక్తం చేశారు మరియు భద్రాచలం గిరిధర్ బుద్ధ నరసింహా రావు. భద్రాచలం రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# వెంకటేశ్వర నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర జెండా ఆవిష్కరణ.

జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు యాదిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీలో, అధ్యక్షులు యాదిరెడ్డి, 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసినారు ముఖ్య అతిథులుగా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి హాజరై మీడియాతో మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతుందని.

దేశ పౌరుల త్యాగ ఫలితమే స్వతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే, దేశానికి స్వాతంత్రం వచ్చిందని మాట్లాడినారు, మండల ప్రజలకు ప్రత్యేక 79వ స్వతంత్ర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# లింగరాజు పల్లి గ్రామపంచాయతీ దగ్గర 79 వ స్వాతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో గ్రామ సెక్రెటరీ సమక్షంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ సెక్రెటరీ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో గ్రామపంచాయతీ దగ్గర పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ముల్లపాటి మురళి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,**జూలూరుపాడు మండలం బాధ్యతాయుత విధి నిర్వహణ, కృషి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న జూలూరుపాడు పోలీస్ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ముల్లపాటి మురళి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అట్టహాసంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరిమింటెంట్ రోహిత్ రాజు చేతుల మీదుగా ఉత్తమసేవా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా ప్రశంస పత్రాలు అందుకోవాలని జూలూరుపాడు మండలం ప్రజలు కోరుకుంటున్నారు జూలుపాడు పోలీస్ సిబ్బంది అభినందించినారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన యాదవ సంఘం అధ్యక్షులు మంటిపల్లి వెంకటేష్ యాదవ్
ఆత్మకూర్(ఎం) ఆగస్టు 15 పల్లెర్ల గ్రామంలో యాదవ సంఘంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షులు మాంటిపల్లి వెంకటేశం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వేచ్ఛకై జరిగిన స్వాతంత్రోద్యం ఉద్యమం పోరాటంలో అనేక మంది అమరులైన వారిని స్మరించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి ఐలయ్య, కార్యదర్శి కన్నెబోయిన మహేష్ బండి సూరయ్య,ఆశయ్య, గోపాల్, మల్లయ్య కిష్టయ్య, మల్లయ్య, లెనిన్, బక్కయ్య రాములు,నర్సయ్య, ముత్తయ్య పర్వతాలు,రవికుమార్ కృష్ణ, బుచ్చిమల్లు,శ్రీశైలం,మల్లేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం భవనంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**
జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అధ్యక్షులు లక్ష్మయ్య స్వామి
ఆత్మకూర్(ఎం) ఆగస్టు 15 పల్లెర్ల గౌడ సంఘం భవనంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి గౌడ్,మెంబర్లు నోముల కిష్టయ్య గౌడ్ లోడి నాగరాజు గౌడ్, పెద్దగాని వెంకన్న గౌడ్, నోముల శేఖర్ గౌడ్, లోడి వెంకన్న గౌడ్, నోముల దేవయ్య గౌడ్, తండ మచ్చగిరి గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతువేదికలో జాతీయ జెండాను ఎగరవేసిన ఏఈవో హసీనా..



**తల్లాడ ఆగష్టు 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో రైతు వేదిక వద్ద గ్రామ విస్తరణ అధికారి హసీనా శుక్రవారం మువెన్నల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం పోరాటంలో అనేకమంది త్యాగదనులు తమ ప్రాణాలను సైతం అర్పించారని గుర్తు చేశారు. ఆ మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, పులి వెంకట నరసయ్య, కోసూరు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



జాతీయ జెండాను ఎగురవేసిన గ్రంథాలయ చైర్మన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,** భారత 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక జిల్లా గ్రంథాలయావరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఎగురవేశారు. అనంతరం జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం కోసం భారతదేశంలోకి అడుగుపెట్టిన ఆంగ్లేయులు ఈ దేశ ప్రజలను బానిసలుగా చేసి ఇక్కడి సంపదను కొల్లగొట్టారని అన్నారు. భారతదేశ బానిస సంఖ్యలను విడిపించేందుకు సాగిన సుదీర్ఘ పోరాటం లో ఎందరో అసువులు బాసారని చెప్పారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం భారతీయులుగా స్వేచ్ఛ వాయువులు పీల్చగలుగుతున్నామని చెప్పారు. ఎన్నో అసమాన త్యాగాలతో సాధించుకున్న దేశాన్ని ప్రపంచ పటంలో ముందు వరుసలో నిలిపేందుకు యువత నడుం బిగించాలని, మహనీయుల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మేధో శక్తిని పెంచుకొని దేశ మహోన్నత భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పారకురాలు జి.మణిమృదుల ఆఫీసు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి.




- దశాబ్దాలు గడుస్తున్నా పేదల దరిచేరని స్వతంత్ర ఫలాలు.
- ఆర్థిక వ్యత్యాసాలు, మతోన్మాదం దేశపురోగమనాని కి విఘాతం.
- ఇండిపెండెన్స్ వేడుకల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్ట్ 15,**దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, ఈ పరిస్థితు అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని సిపిఐ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సెయింట్ మేరీస్ పాఠశాల, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామ పంచాయతి కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటో స్టాండులు, హమాలి కార్మికుల అద్దాలు, చిరువ్యాపారులు కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ పరిపాలకుల నుంచి దేశానికి విముక్తి లభించి ఎనిమిది దశాబ్దాల కు చేరువవుతున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు పేదల దరిచేరలేదన్నారు. దేశం అభివృద్ధిచెందుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు ప్రజలవైపు విస్తరించడం లేదని, తొంబై శాతం దేశ సంపద పదిమంది బకాసురుల చేతిలో మగ్గతుండగా కేవలం పది శాతం సంపద 90శాతం ఉన్న ప్రజల చేతిలో ఉందని అన్నారు. మతం పేరుతో, కులంపేరుతో సమాజాన్ని విభజిస్తూ కేంద్రం పబ్బం గడుపుకుంటోందని, కేంద్రం కుయుక్తులను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, గెద్దాడు నగేష్, కె రత్నకుమారి, యాండ్ర మహేష్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రవాణా శాఖ అధికారి గా అవార్డు అందుకున్న సంఘం.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సంఘం వెంకట పుల్లయ్య

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 15,**భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌గా, అలాగే అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా విధులు నిర్వహిస్తున్న సంగం వెంకట పుల్లయ్య , తన వృత్తి ద్వారా సమాజానికి రోడ్డు భద్రత %-% ప్రమాదాలు నివారణ కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తూ, ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించడంలో విశిష్టమైన సేవలు అందించారు.రోడ్డు భద్రత అవగాహనతో పాటు ఆయా సందర్భాలు పురస్కరించుకొని హెల్మెట్స్ పంపిణి చేయడం,ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెండ్లి రోజు వంటి ప్రత్యేక సందర్భాలలో, అలాగే లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సందర్భాలలో కనీసం ఒక మొక్కను నాటి ప్రేమతో పెంచాలని పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సహిస్తున్నారు. రక్తదానం ద్వారా అవసరార్థుల ప్రాణాలను కాపాడాలని,రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి చేర్చేలా చర్యలు తీసుకుని గుడ్ సమారిటన్ గా నిలవాలని పౌర బాధ్యతను గుర్తు చేస్తున్నారు.
ఈ సేవలను గుర్తించి, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ రవాణా శాఖ అధికారి గా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ అవార్డును రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడానికి తోడ్పాటు అందించిన జిల్లా రవాణాశాఖాధికారి వి.వెంకట రమణ కి, ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ కి, అలాగే నాతో పాటు విధుల నిర్వహణలో భాగస్వామ్యమైన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ప్రోత్సాహం అందించిన అందిస్తున్న రవాణా శాఖ ఉన్నతాధికారులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు నా వృత్తిపట్ల మరింత బాధ్యతను పెంచింది. ఇకపై ఇంకా ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తాను అని తెలియజేసారుఅలాగే వారితో పాటు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా టీజీవో కార్యవర్గ సభ్యులు, గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు రవాణా శాఖలోని ఉద్యోగులందరికీ టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చ గిరి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య బిజెపి నాయకులు పరకాల రాంబాబు బబ్బురి శివలింగం గడ్డం స్వామి బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ బీజేవైఎం నాయకులు బండారు సాయి పంజాల వివేకానంద బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు?

# ఆత్మకూరు మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు, జిల్లా ఆల్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు

ఈ రోజు భువనగిరి జిల్లా కేంద్రం లో వారి కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగుర వేశారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని సీనియర్ సిటిజన్స్ లకు అందుబాటులో వుంటామని వారి పోషణ విషయంలో ఏమైనా ఇబ్బందులు వుంటే భువనగిరి ఆర్ డి ఓ గారికి విన్నవించి పరిష్కారం చేయిస్తామని తెల్పారు ప్రభుత్వం నుండి మంజూరైన డే కేర్ సెంటర్ సీనియర్ సిటిజన్స్ సంఘానికి అలాట్ చేయాలని కలెక్టర్ గారిని కోరారు.
ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశం ఉపాధ్యక్షులు దశరథ, రవీందర్ , లక్ష్మీ నారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు మండలంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బూడిద బిక్షమయ్యగౌడ్

- మాజీ ఎమ్మెల్యే
- మాజీ డిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి











**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**మరియు బీసు చందర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు మరియు ఆటో కార్మికులకు బియ్యము పప్పు దినుసులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాస కవిత ఇంద్రారెడ్డి కోరే బిక్షపతి హరీదీప్ రెడ్డి, అరుణ, ప్రవీణ్ రెడ్డి దశరథ మరియు బి.ఆర్.ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు

# కోర్టులో మువ్వెనల జెండా రెపరెప.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు ఎస్ సరిత కె.కిరణ్ కుమార్, కే. కవిత, కే సాయి శ్రీ , స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాధవరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ ఉప్పు అరుణ్, చిన్నికృష్ణ, కాసాని రమేష్, మాలోత్ ప్రసాద్ , మహిళా రిప్రజెంటేటివ్ ఆడపాల పార్వతి సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు నాగలక్ష్మి, ఎన్ . లావణ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. కిరణ్ ,న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చెస్సు ,క్రికెట్, షటిల్ , కుర్చీలాట , త్రాడు లాగుడు న్యాయమూర్తులచే బహుమతి ప్రధానం , ఫోటో సెషన్ నిర్వహించారు.

# చేగుంట మండల్ ఎమ్మార్వోకు, ఇంచార్జి మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం, అందజేత



ఆగస్టు 15 (సి కే న్యూస్) చేగుంట : స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో చేగుంట మండల్ తాసిల్దార్ శ్రీకాంత్ కు, బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇన్ డ్యూటీస్ ప్రశంసా పత్రం అందుకున్నారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా తాసిల్దార్ శ్రీకాంత్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శ్రీకాంత్ మండలం వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందించి, వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంకా మంచి సేవలను ప్రజలకు అందించాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ ను, అభినందించారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

● జాతీయ జెండాను ఆవిష్కరించి,జిల్లా ప్రజలు, పోలీసు అధికారులు సిబ్బందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పి రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.

మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని అన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరిని సమానంగా చూడటం,ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు.భిన్న భాషలు,భిన్న జాతులు,భిన్న మతాల కలయిక మన భారత దేశం అని,ఇన్ని విభిన్న సంస్కృతి, సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం మరియు ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని,భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ పనిని మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని,ప్రజలు పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని,మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేంధర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఏఆర్ డిఎస్పీ సత్య నారాయణ, ఎస్పి ఇన్స్పెక్టర్లు సీ.హెచ్ శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్ డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ మరియు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంద్రా ఆగస్టు నాడే పీవో పండంటి బిడ్డకు తండ్రి.

● సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి. స్వరం కూడా మారింది. సామాన్యుల నుంచి, ఐఏఎస్ ల వరకు ప్రభుత్వ దవాఖానాకు పయనం కడుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే....

భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు.ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు

**సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం ...**

సర్కార్ దబాఖానాలో ఐఏఎస్ సతీమణి పురుడు పోసుకున్న సంఘటన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ సతీమణి మనీషా రాహుల్ నిండు గర్భిణి. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ఫ్రీ డెలివరీ అవుతుందేమోనని వేచి చూశారు. కానీ అలా జరగకపోవడంతో ఆపరేషన్ చేయడంతో శుక్రవారం ఉదయం 3.16 నిమిషాలకు పండంటి మగ బిడ్డకు ఆమె జన్మనిచ్చింది. పిఓ రాహుల్ తండ్రి అయ్యారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ ఆఫీసర్ అయినప్పటికీ...బి.రాహుల్ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో తన సతీమణికి ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకున్నందుకు సర్వత్ర ఆశ్చర్య పడుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలిగేందుకు ఇటువంటి చర్యలు ఉపక్రమిస్తాయని పలువురు చర్చించుకుంటున్నారు

**పంద్రాగస్టు నాడే పండంటి బిడ్డకు పీఓ తండ్రి ...!**

ఆగస్టు 15 తెల్లవారుజామున, అందులోనూ శుక్రవారం, స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఐటిడిఏ పిఓ పండంటి మగ బిడ్డకు తండ్రి అయ్యారు. పిఓ రాహుల్ అంటేనే ప్రతి విషయంలో ఒక స్పెషల్ ఉంటుంది. పేరు బలమో ఏమో కానీ అన్ని అంశాల్లో కూడా పిఓది ప్రత్యేక శైలి. భద్రాచలం ఐటిడిఏ పిఓగా ఏడాది పాలనను విజయవంతంగా పూర్తి చేశారు. విద్యలో తనదైన శైలిలో మార్పు చూపించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలకు ఫీవో రాహుల్ సృష్టి ట్రైబల్ మ్యూజియం అద్దం పడుతోంది. వారి సతీమణి మనిషా కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే. వీరిది ప్రేమ వివాహం. పిఓ సతీమణి చక్కని పెయింటర్ కూడా. వీరిద్దరిది అన్యోన్య దాంపత్యం. చూడ ముచ్చటైన ఈ జంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా నిర్ణయం తీసుకోవడం అందరి చేత ప్రసంశింప జేసింది. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.జితేష్ పాటిల్ సతీమణికి కూడా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగిన విషయం విధితమే. భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ సతీమణి మనిషా రాహులకు ప్రసవంకు గైనిక్ డాక్టర్స్ డా. సాత్విక, డా. శంషాద్ మత్తు వైద్యురాలు డా.కౌండిన్య, చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. క్రాపా విజయ్, మిడ్ వైఫ్ విజయం శ్రీ, పుష్పలత

హెడ్ సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సునీత, కళ్యాణి, ఓ.టి అటెండెంట్స్ నిర్మల, సుజాత, ఖాజా, శివ ఏ డి ఎం హెచ్ ఓ డా. సైదులు,డా. చైతన్య, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ తదితరులు వైద్య సేవలు అందించారు. ఇదిలా ఉండగా పండంటి మగ బిడ్డకు తండ్రి అయిన ఐటీడీపీఓ రాహుల్ కు ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు , వివిధ యూనిట్ అధికారులు స్వీట్ తినిపించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.

# గూడూరు సత్తిరెడ్డి ఆశయాల సాధనకై కృషి చేద్దాం...

**సిర్పంగి స్వామి**

**సిపిఎం మండల కార్యదర్శి.**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15. భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన చిన్నతనంలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సిపిఎం పార్టీలో చేరి అనేక ప్రజా సమస్యలపై పోరాడుతూ చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేసి మరణించిన అమరజీవి గూడూరు సత్తిరెడ్డి గారి ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేద్దామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు

శుక్రవారం గూడూరు సత్తిరెడ్డి గారి 13వ వర్ధంతి ఏదుల్లగూడెం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గూడూరు సత్తిరెడ్డి గారు భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన నిరంతరం పేదల, వ్యవసాయ కూలీల, కార్మికుల,రైతుల సమస్యల పరిష్కారం కోసం పని చేశారని సిపిఎం నాయకుడిగా పొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాలకు ఎంపీటీసీగా పనిచేస్తూ ఏదులగూడెం రైతుల నీటి సమస్యను తీర్చేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ కావాలని పోరాడి విజయం సాధించాడన్నారు 2008లో సిపిఎం పేదల ఇంటి స్థలాల సమస్యపై నిర్వహించిన ఐదు రోజుల ఆమరణ నిరాహార దీక్షలో పాల్గొన్నారని ఆయన జీవితాంతం ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించారని చివరి శ్వాస విడిచే వరకు సిపిఎం పార్టీ నాయకులుగా నిబద్ధతతో నిస్వార్థంతో పనిచేశారని ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం పోరాటాలు నిర్వహించుదామని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సిపిఎం జెండావిష్కరణను సిపిఎం సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి ఎగురవేయగా కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కల్యారి రామచందర్, సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ, చేగురి నగేష్, సిఐటియు మండల నాయకులు కొండే నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్, సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు వెంకట నరసింహారెడ్డి, లక్ష్మమ్మ,ప్రవీణ్ రెడ్డి, కందడి బుచ్చిరెడ్డి, సీనయ్య,తదితరులు పాల్గొన్నారు

# పోస్ట్ ఆఫీస్ లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి





సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్
ఆత్మకూర్ పోస్ట్ ఆఫీస్ లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పోస్ట్ ఆఫీస్ లో ఎస్ పి ఎం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో,ఎస్ పి ఎం, అమర్నాథ్ గారు మతిన్, హారిక ,స్వాతి, రిష కండి మల్ల, తదితరులు పాల్గొన్నారు

# పరిశోధనా రంగంలో పూరియా తండా వాసికి ఓయూ నుంచి డాక్టరేట్



సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం పూరియ తండా గ్రామానికి చెందిన బాదావత్ వీరు ఆంగ్లంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్ డి డాక్టరేట్ను పొందారు వీరు ఇంటర్మీడియట్ వరకు వారి సొంత మండలంలోని విద్యనభ్యసించినారు. ఆ తదుపరి ఉన్నత విద్యను హైదరాబాదులో పూర్తి చేయటం జరిగింది. ప్రొఫెసర్ బి. విజయ గారి పర్యవేక్షణలో " %రూ ర్బుంఎ శీట్ త్ఖుఎఊఅశీఅ ఖఅఎ ఎబశ్రీబతీవ శీట ఋఱశ్రీం ుఎశ్రీఖఅస్తుఱు%" అనే పరిశోధన గ్రంథాన్ని సమీర్పించగా ఆయనకు డాక్టరేట్ లభించినట్లు పేర్కొన్నారు. కాగా వీరు ప్రస్తుతం నిర్మల్ జిల్లా, ఖానాపూర్ లోని మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వీరు కి తోటి ఉపాధ్యాయులు, తన కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# నిరంతరం జాతీయ జెండా ఎగిరే వేసే క్రీడాకారులను తీర్చిదిద్దాలి

**స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**

**ఎల్ బి స్టేడియంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు**



సి కె న్యూస్ ప్రతినిధి:శత్రు దేశాల్లో సైతం జాతీయ జెండాను సగర్వంగా ఎగురవేసే శక్తి కేవలం క్రీడాకారులకు మాత్రమే ఉంటుందని అటువంటి అవకాశాలు సృష్టించే క్రీడాకారులను ఛాంపియన్లను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఎల్ బి స్టేడియం లో ని జరిగిన పంద్రాగస్టు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ కీర్తి ప్రతిష్టలను సగర్వంగా చాటే క్రీడాకారులను తీర్చేతిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో మనదేశ ఔన్నత్యాన్ని చాటే క్రీడాకారులను తీర్చిదిద్దడానికే తెలంగాణ నూతన క్రీడా విధానం రూపొందించబడిందని ఆయన అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు హైదరాబాద్ వేదికగా శాశ్వత చిరునామాల తీర్చిదిద్దేందుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది కోచులు నాలుగవ తరగతి సిబ్బంది క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మౌర్యస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన దుబ్బాక ఇన్చార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి







ఆగస్టు 15 (సి కే న్యూస్) చేగుంట :స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మసాయిపేట మండలం రామంతపూర్ ఎన్ హెచ్ 44 పైన మౌర్యస్ రెస్టారెంట్ ను శుక్రవారం నాడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని రెస్టారెంట్ ను ప్రారంభించారు మౌర్యస్ రెస్టారెంట్, చైర్మన్ కాశబోయిన భాస్కర్,ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మండల్ జనరల్, సెక్రెటరీ, దుబ్బాక నియోజకవర్గం యూత్ అధ్యక్షులు, చేగుంట మండల్ యూత్ అధ్యక్షులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు

# బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అందరి బాధ్యత
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**సి కె న్యూస్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు కేవలం పండుగ రోజు మాత్రమే కాదు, దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుల త్యాగాన్ని స్మరించుకునే పవిత్ర సందర్భం. 79 ఏళ్ల క్రితం మన దేశం ఆంగ్లేయ శాసనాల బంధనాల నుంచి విముక్తి పొందింది అన్నారు. ఆ స్వేచ్ఛను సాధించడానికి అనేకమంది వీరులు తమ ప్రాణాలను అర్పించారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ , వీర సవార్కర్ వంటి మహనీయులు మనకు స్వతంత్ర్యం అనే వరాన్ని అందించారన్నారు.

స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి పౌరుడి బాధ్యత. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ దేశ సమగ్రత, అభివృద్ధి, జాతీయ భద్రత కోసం కృషి చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ %-% సబ్కా విశ్వాస్ %-% సబ్కా ప్రయత్న్ అనే నినాదంతో దేశం ముందుకు సాగుతోందన్నారు.

ఈ రోజు మనం దేశభక్తిని కేవలం మాటల్లోనే కాకుండా, మన పనుల ద్వారా కూడా చాటుకోవాలి. అవినీతి, మతభేదాలు, ప్రాంతీయ విభేదాలు దూరం చేసి, అందరం కలిసి దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు.

ఈ కార్యక్రమంలో నాయకులు గంట్యాల విద్యాసాగర్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, తొడుపునూరి రవీందర్, పమ్మి అనిత తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిలో ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి తో కలిసి జాతీయ జెండాను ఎగురవేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు నాటి త్యాగధనుల పోరాట ఫలితమేనని అన్నారు. స్వేచ్ఛ పూరిత వాతావరణం లో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహారావు, హారికా నాయుడు,సాధు రమేష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యత్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజెండ్ల సాయికుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,మొక్కా శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని నరేంద్ర,చంద్రశేఖర్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కోట రాంబాబు,జెర్రిపోతుల అంజనీ కుమార్, గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, తాళ్లూరి హనుమంతరావు,వాసిం,మహమూద్, కొత్తపల్లి పుష్ప,చల్లా ప్రతిభారెడ్డి రెడ్డి,ఊరుకొండ చంద్రిక,బలుసు లక్ష్మీ, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, దేవత్ శంకర్ నాయక్, లింగాల రవికుమార్,సుగుణ, రమాదేవి,జొన్నలగడ్డ అరుణ, దమయంతి, ఫరీద్ ఖాద్రి, బెజ్జం గంగాధర్, జాని, జాకీర్ హుస్సేన్, అబ్దుల్ అహాద్, కైసర్, ముజాహిద్దీన్, షేక్ గౌస్, అవేజ్ గౌస్, కంపాటి వెంకన్న, కాశిని శ్రీనివాస్, శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ మరియు సేవ రత్న అవార్డు అందుకున్న కందుల సుధాకర్





**సి కె న్యూస్ ప్రతినిధి:** త్రోన్ ఆఫ్ గ్రేస్ వారు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో కందుల సుధాకర్ చేసిన సామాజిక సేవను గుర్తించి డాక్టర్ తో పాటు సేవా రత్న అవార్డును బహుకరించారు.

స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో కందుల సుధాకర్ సామాజిక మరియు సమాజ సేవలను గుర్తించి ప్రజాసేవలో తెలంగాణ రాష్ట్ర జాగృతి పేరిట మరియు కరోనా సమయంలో నిత్యవసర వస్తువులు వస్త్రాల పంపిణీ, పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో సేవ చేసి, స్వచ్ఛ భారత్ పేరిట మొక్కలు నాటి సాంస్కృతిక రంగంలోనూ సంజీవని, మూఢనమ్మకాలు, ముక్కోటి కష్టాలు, ప్రేమ చల్లారిపోతుంటే, ఆత్మ పోరాటం, రచనలు చేసి కలం ఎత్తి వ్రాయించి గల నెత్తి పాడురా, రాజకీయాల్లో యువత పాత్రకు కాకతీయ యూనివర్సిటీ వరంగల్ నుండి అవార్డును అందుకున్నారు మరియు సామాజిక మాధ్యమాల్లో కె ఎస్ ఆర్ తెలంగాణ కేసరిగా మరియు కందల సుధాకర్ యూట్యూబ్ గా పలు నాటికలు సమాజంలో మూఢనమ్మకాలు తొలగించే ప్రయత్నం చేస్తూ వెటర్నరీ డిపార్ట్మెంట్లో మూగజీవాలకు సేవలందిస్తున్నారు 2015 సంవత్సరంలో దైవానుగ్రహం వల్ల కందుల రమాదేవి వివాహ మాడారు ప్రజాసేవ కార్యక్రమంలో ముందుకు సాగుతూ ఇంకా ఎక్కువగా అభిమానాలు పొందుకోవాలని ఆశతో ఉన్నానని ఈ అవార్డుకు తనని ఎంపిక చేసి డాక్టరేట్ మరియు సేవరత్న అవార్డును అందించిన త్రోన్ ఆఫ్ గ్రేస్ సంస్థ వారికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..



- అందుకు నిరంతర కృషి జరుగుతోంది
- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండబాల, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమారి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, కాంగ్రెస్ నేతలు మానుకొండ, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు

**సి కె న్యూస్ ప్రతినిధి :** ఖమ్మం: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 2లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాల సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, విద్యార్థి, యువజనుల వికాసానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వం తీరు మారాలి..**

రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటూ.. పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ.. అటు నుంచి సహకారం కరువైందని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీరు మారాలని కోరారు.

ఈ కార్యక్రమంలో..: మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ నేతలు కొత్తా సీతారాములు, బెల్లం శ్రీనివాస్, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్, మిక్కిలినేని నరేందర్, ప్రతిభా రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పలుచోట్ల వేడుకలకు హాజరు: పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో, కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో, నూతన బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు..

- పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన %మీజ%, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

**సి కె న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు, జిల్లా ప్రజలకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు 79వ స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను నిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వాతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తిగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ గారు తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని కొనసాగించి స్వరాష్ట్రాన్ని సాధించారని, కెసిఆర్ గారి తెలంగాణ ఉద్యమ పోరాటానికి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలే స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రూరల్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, లకావత్ గిరిబాబు, కార్పొరేటర్ లు పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి రామా వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల



వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, దరిపల్లి వీరబాబు, మందడపు శంకర్రావు, సయ్యద్ బురాన్, షేక్ నాగుల్ మీరా, రాజేష్ మహిళ నాయకురాలు కొల్లు పద్మ, భారతి, వుబ్బలపల్లి నిరోషా, యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ, నాయకులు చిత్తారు సింహాద్రి, హెచ్ ప్రసాద్, శంషుద్దీన్, మహమ్మద్ రసూల్, సద్దాం షేక్, చీకటి రాంబాబు, నెమలికొండ కిషోర్, మోసిన్, షారుక్, షకీన, వలి, మాధవి, సుజాత మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొప్పుల యాదిరెడ్డి ఎన్నిక.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల యాదిరెడ్డి సేవలను గుర్తించి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేసినారు. కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చిన అధ్యక్షుల వారికి జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు పార్టీ కోసం అహర్నిశాలు శ్రమిస్తానని మాట్లాడినారు.



# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణి

- నిరుపేదలకు అండగా విక్టరీ బోథ్ కన్స్టిట్యూన్సీ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ






**సి కె న్యూస్ ప్రతినిధి:** 79వ ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఇచ్చోడ స్థానిక ప్రభుత్వ పి. హెచ్. సి హాస్పిటల్ లో బాలింతలకు, మరియు రోగులకు మరియు పేదలకు ఉచితంగా దుప్పట్లు మరియు పండ్లు పంపినిచేసిన విక్టరీ బోథ్ కన్స్టిట్యూన్సీ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ..

ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్, గౌరవ అధ్యక్షులు కే. సదానందం, ప్రెసిడెంట్ జకర్య, జనరల్ సెక్రటరీపాస్టర్ క్రాంతికుమార్, జాయింట్ సెక్రటరీ రెవ. మాణిక్యం, ఆర్గనైజర్ ఎగ్జిక్యూటివ్ పాస్టర్ రమణ తిమోతి, బోథ్ హార్వెస్ట్ సీనియర్ పాస్టర్ పిడుగు సునీల్, బెతేస్తా చర్చి పాస్టర్ రాజు, షాలోమ్ చర్చి పాస్టర్ నెహెమ్యా, పాస్టర్ ప్రమోద్,
ఎబినేజర్ చర్చి పాస్టర్ కరుణాకర్, పాస్టర్ రాజేష్, పాస్టర్ పాల్ రాజు, పాస్టర్ పేతురు, పాస్టర్. అమృత్, పాస్టర్ బోయజ్, పాస్టర్ ఉదయ్ రాజ్, మరియు పాస్టర్ నరేష్ జకర్య పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘురాం రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం: పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం రఘునాథపాలెం మండలం బల్లేపల్లిలో నూతన వధూవరులు గడ్డం శివరామకృష్ణ, సుప్రియ దంపతులను వారి నివాసానికి వెళ్లి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కొత్తపల్లి రామకృష్ణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నివేదితా జెండా ఆవిష్కరణ చేశారు.

ప్రిన్సిపాల్ నివేదితా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలని, బలమైన దేశాలలో మనది నాలుగవ స్థానం లో ఉందని, రేపటి భావి భారత పౌరులైన మీరు, దేశాన్ని అగ్రగామిగా ఉంచడానికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా బాగా చదువుకొని దేశ రక్షణలో, దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

జెండా ఆవిష్కరణ తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు భరతమాత, స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం శ్రీ చేతన్ , కోఆర్డినేటర్ శ్రీ కృష్ణారావు , పాఠశాల ప్రిన్సిపాల్ నివేదితా మేడం, వైస్ ప్రిన్సిపాల్ శశాంక్ యాచమనేని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## ఘనంగా సాయి ఎక్సలెంట్ స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 15,** మండలంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ, కృష్ణుని, గోపికల వేషధారణలు ధరించి అలరించారు. ఈ సందర్భంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల ప్రిన్సిపాల్ శారదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ కలిగి, చదువును కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ చదవాలన్నారు. అదేవిధంగా కృష్ణాష్టమి పండుగ యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. కృష్ణాష్టమి వేడుకలు ముందస్తుగా చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళిక ఏర్పరచుకొని చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు ఆరెబోయిన హుస్సేన్, జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు ఆరెబోయిన నాగలక్ష్మి, అశోక్ కుమార్, నరసింహారావు, ఆరె బోయిన సరిత, సత్యవతి, నభీన , అనిత, దుర్గ భవాని, సరిత, నవ్య, పావని, ప్రశాంతి, విద్య, వీణ, విజయ, కళ్యాణి, నందిని, రమేష్, మణిదీప్, అరుణ, రిచిత, స్వాతి, అరుణ, స్వాతి, విద్యార్థిని, శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి రెడ్డి రామిరెడ్డి మురిపిరాల గ్రామంలో పాఠశాల స్కూల్ పిల్లలకు దాతగా ట్రై బెల్టులు బహుకరించారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలం మరిపిరాల గ్రామంలో దేవి రెడ్డి రామ్ రెడ్డి మొరిపి రాల గ్రామంలో పాఠశాల స్కూల్ పిల్లలకు దాతగా ట్రై బెల్టులు బహుకరించారు వారికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి అంబోధి శంకరయ్య యూత్ ప్రెసిడెంట్ ముద్దసాని శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్స్ పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, షూ పంపిణీ..

**దాత ప్రవాస భారతీయురాలు స్వాతిని సన్మానించిన ఎంఈఓ..**

**తల్లాడ ఆగస్టు 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలంలోని అంజనాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రవాస భారతీయురాలు అనుమోలు స్వాతి బ్యాగులు, షూ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 40 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, అంజనాపురం గ్రామం మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ చేతుల మీదుగా అందించారు అనంతరం స్వాతిని ఎంఈఓతో పాటు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మణుగూరు లో కొమురం భీం విగ్రహావిష్కరణ చేసిన మంత్రి సీతక్క

- **ఆదివాసీల ఆత్మ గౌరవ ప్రతీక కొమురం భీమ్**
- **ఆదివాసీలకు అత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కోమురం భీం**
- **నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీం**



**సి కె న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లోని మణుగూరు లోని కె టి పి యస్ ఎదుట ఆదివాసి జాతీయ వ్యవస్థాపకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంద లింగయ్య ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీలకు అత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కోమురం భీం అని మంత్రి సీతక్క అన్నారు. కొమురం భీం లేకపోతే అధివాసీల ఉనికి ఉండెది కాదన్నారు. కొమురం భీం పోరాటంతోనే హక్కులు సాధించబడ్డాయన్నారుఆయన పోరాట స్ఫూర్తితోనే సాగిన ఉద్యమం వల్ల తెలంగాణ రాష్ట్రంసిద్దించిదన్నారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీం అని, అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమురం భీం నిజాంలను ఎదురించాడని అన్నారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేసాడని, పశువుల కాపర్ల పై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పోందాడని కొనియాడారు. కొమరం భీం అదివాసి అత్మగౌరవ ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు

ఈ కార్యక్రమములో భద్రాచలం,పినపాక ఏమ్మెల్యే లు తెల్లం వెంకట్ రావు పాయం వెంకటేశ్వర్లు తో పాటు ఆదివాసి రాష్ట్ర నాయకులు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## గోపిశెట్టి వెంకటేశ్వర్లను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు శీలం కోటారెడ్డి..



**తల్లాడ ఆగస్టు 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, గొల్లగూడెం నాయకులు దుండేటి కేశవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాకు వ్యాపారులు ఆకుల మూర్తి, సురేష్, లక్ష్మీనారాయణ, జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొడ్ల బాబురావు ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రావుల గోపి గౌడ్, చిన్నంశెట్టి రాంబాబు ఉన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో భావితరాలను తీర్చిదిద్దినప్పుడే స్వాతంత్ర్యానికి సార్ధకత..

**అన్నారుగూడెంలో జెండాను ఎగరవేసిన ప్రత్యేక అధికారి ఎండి తాజుద్దీన్..**



**తల్లాడ ఆగస్టు 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎంతోమంది మహనీయులు పోరాట పటిమను, స్ఫూర్తిని ప్రదర్శించారని, వారి అడుగుజాడల్లో నడిచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తల్లాడ మండల వ్యవసాయ అధికారి, అన్నారుగూడెం ప్రత్యేక అధికారి ఎండి తాజుద్దీన్ సూచించారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అన్నారుగూడెం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన మూడు రంగుల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. చిన్ననాటి నుండే విద్యార్థులను మంచిగా చదివించి వారికి మహనీయుల గొప్పతనాన్ని వివరించాలని తెలిపారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చదువు ద్వారానే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలని తెలిపారు. ఈ సందర్భంగా మహనీయుల త్యాగాన్ని ఆయన కొనియాడారు. అనంతరం గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, రావుల గోపి గౌడ్, పులి వెంకట నరసయ్య, గుమ్మ వలరాజు, కోసూరు వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ ( డి ఆర్ డి ఏ) లో పనిచేస్తున్న ఏపీఎం ఆనంద్ కి ఉత్తమ ఏపీఎం అవార్డు రావడం జరిగింది



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**జిల్లా కేంద్రం లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కలెక్టర్ హన్మంతు, డి ఆర్ డి వో, అడిషనల్ డి ఆర్ డి వో గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఎంపిక చేసిన అధికారులకి ధన్యవాదములు తెలిపారు. ఇక నుండి మరింత బాధ్యతగా పని చేస్తాను అని అన్నారు. ఉత్తమ ఏపీఎం అవార్డు పొందిన ఆనంద్ ను పలువురు ప్రశంసించారు.

## మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ.





**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 15. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.** 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తాను. యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్.

79 వ స్వతంత్ర దినోత్సవ జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిలు బత్తిని నగేష్,బుగ్గ ఉదయ్,ఎం డీ సయ్యద్,మైసోళ్ళ వెంకటేష్,నరేష్,మండల ఉపా ధ్యక్షులు సురేష్,మనోజ్,మహిపాల్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సాయి,అరుణ్,నవీన్,వినోద్,లింగస్వామి, ప్రశాంత్,రంజిత్,మారగోని సురేష్, సత్యనారాయణ,సతీష్,వేణు, మధు, కిషన్,బాలు, రవి, విన్ను,చింటు, ప్రవీణ్, గణేష్,సాయి,వినేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఓలం దాస్ నవీన్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పనకబండలో వలం దాస్ నవీన్ జరుపుకున్నారు జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని దేశ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు పత్తిని ధర్మయ్య ఓర్సు శీను తదితరులు పాల్గొన్నారు

# నూతనకల్ లో జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి



**తల్లాడ ఆగస్టు 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** నూతనకల్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ హాజరైనారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా ఈనాడు స్వాతంత్ర దినోత్సవం మనం జరుపుకుంటాం అని గుర్తు చేశారు. విద్యార్థులందరూ స్వాతంత్ర సమరయోధులందరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఎంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యజమాన్యం పంచాయతీ సెక్రెటరీ కళ్యాణపు వెంకటయ్య తోట శ్రీకాంత్, సుందర్ రావు, వీరబాబు, భూషణం, హరీష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# తల్లాల్లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తల్లాడ ఆగస్టు 15 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం రింగ్ సెంటర్లో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాప సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాపా సుధాకర్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలితంగా ఈనాడు స్వతంత్రం లభించిందని ఈ సందర్భంగా సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ ని సన్మానించిన లారీ అసోసియేషన్ నాయకులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్) ఆగస్టు 15,**టేకులపల్లి మండల లారీ యూనియన్ ఆధ్వర్యంలో లారీ యూనియన్ ఆఫీస్ నందు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం టేకులపల్లి లారీ యూనియన్ ఆఫీస్ నందు ఇల్లందు డివిజన్ టిప్పర్ , బాడీ లారీ అసోసియేషన్ మరియు కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ చిట్టి బాబు మరియు ఎన్. నరసింహ రావు ,మౌలానా, జెమినీ, వెంకటేష్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమించబడిన బోడ మంగీలాల్ నాయక్ కి మర్యాద పూర్వకంగ ఆహ్వానించి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లొ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు పాయం వెంకన్న, శ్రీను, సురేష్ బాలకృష్ణ, వంశీ, హరి, వీరన్న, భూక్యా సురేష్, లక్ష్మన్, విజయ్, పుల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్




**సికె న్యూస్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ కుమారుడు నక్క అఖిలేష్ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని రోడ్డు వ్యవసాయ క్షేత్రంలో నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చిన్న వయస్సులో వారు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఉత్తమ తహసిల్దార్ గా లంకపల్లి వీరభద్రునికి అవార్డు





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),ఆగస్టు 15** ,విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన టేకులపల్లి తహసిల్దార్ లంకపల్లి వీరభద్రం ఉత్తమ తహసిల్దార్ గా ఎంపికయ్యారు . వీధుల్లో చేరిన అనతి కాలంలోనే భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయడం , రెవిన్యూ సమస్యల పరిష్కారం లో చొరవ చూపడం , రేషన్ కార్డుల ప్రక్రియ వేగవంతం తదితర పనుల గాను ఉత్తమ తహసిల్దార్ గా ఎంపికయ్యారు . శుక్రవారం కొత్తగూడెంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతులు మీదుగా మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్నారు . అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు అందించిన టేకులపల్లి ఆర్ ఐ సౌజన్య , ఆఫీస్ సబ్ ఆర్డినేట్ రాంబాబు కి ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రశంస పత్రాలు అందుకున్నారు .

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- 16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , ఆగస్టు -15:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయ లకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు.యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దుల పల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు.

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సిడి చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు.

అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.



నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద 35 వేల 645 మందికి 93 కోట్ల 50 లక్షల 82 వేల 840 రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రులు, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.

యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని, 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.

తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించబడుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచు కొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసామని, మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్ల 65 లక్షలతో మంజూరు చేసామని, మున్నేరు నది ఇరువైపులా 525 కోట్ల 36 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టామని డిప్యూటి సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో 9 లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ జిల్లాలోని 248 ఉన్నత పాఠశాలల్లో 759 డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నా మని, జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 కోట్ల 96 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులను చేపట్టామని అన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 345 కోట్ల 21 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశామని, వడ్డీ లేని రుణాల పథకం క్రింద జిల్లాలో 19 వేల 27 మహిళా సంఘాలకు 37 కోట్ల 88 లక్షల రూపాయలు విడుదల చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 215 క్లెయిమ్ లకు 2 కోట్ల 26 లక్షలు అందజేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 955 ప్రభుత్వ పాఠశాలల్లో 23 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 821 అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు.జిల్లాలో ప్రత్యేకంగా మహిళా సంఘాల ద్వారా మహిళా మార్ట్, 64 స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇసుక రీచ్ ల నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామని అన్నారు. ఇందిరా మహిళ డైయిరీ క్రింద 20 వేల స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో 40 వేల గేదెలను మంజూరు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని, మధిర నియోజకవర్గంలో 5 మండలాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని అన్నారు. 2025-26 సంవత్సరంలో నూతనంగా 7 గురు ఎస్సి విద్యార్థులకు అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద నిధులు మంజూరు చేశామని, 2025-26లో వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 18 లక్షల 38 వేల మొక్కలు నాటామని అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో సఫారీ వాహనాలు, పర్యావరణ అవగాహన లైబ్రరీ, బోటింగ్ ఏర్పాటు చేశామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 4 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని ఆవిష్కరించిందని, జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశామని, ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు, చిన్న పిల్లల ప్లే ఏరియా అభివృద్ధి చేశామని,జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ కు చర్యలు తీసుకున్నామని అన్నారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై ఖమ్మంలోని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్, హార్వెస్ట్ స్కూల్, న్యూ విజన్ హై స్కూల్, కేజీబీవీ చింతకాని, టేకులపల్లికి చెందిన టీజీఎస్.డబ్ల్యూఆర్ ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి డిప్యూటీ సి.ఎం., జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం వన సంరక్షణ సమితి సభ్యులకు 9 లక్షల 20 వేల విలువ గల ఒక ట్రాక్టర్, 10 లక్షలు విలువ గల ఒక అశోక్ లే ల్యాండ్ దోస్త్ వాహనం డిప్యూటీ సి.ఎం. అందజేశారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వైరా మండలం గండుగులపాడు గ్రామానికి చెందిన (19) మంది హమాలీ లబ్ధిదారులకు ఒక్కొక్కటి 47 వేల విలువ గల (19) మోటర్రైజ్డ్ హమాలీ రిక్షాలు మొత్తం 8.93 లక్షల విలువ గలవి వంద శాతం సబ్సిడీతో డిప్యూటీ సి.ఎం. అందజేశారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, గ్రామీణాభి వృద్ధి సంస్థ, అటవీ, స్త్రీ శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం, నగరపాలక సంస్థ ద్వారా మెప్మా ఉత్పత్తులు, నీటి పారుదల, పశు సంవర్ధక శాఖలు, ఆర్టీసీ, హౌసింగ్, చేనేత జౌళి శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను డిప్యూటీ సీఎం పరిశీలించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.